01ATP10F.qxd:01ATP10F.qxd 11/10/22 10:55 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 11 అక్టోబర్ 2022 పేజీలు : 04

ప్రాణహాని ఉందని ముందే చెప్పినా...

- పోలీసులు పట్టించుకోలేదు - వీడని డెత్ మిస్టరీ
- నేడు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాక

మీడియాతో మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి సోదరి

హిందూపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త

సుమారు మూడు నెలల కిందటే తనకు ప్రాణహాని వుందని గ్రహించిన వైసిపి మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి (రాము) పోలీసులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోలేదని ఆ నిర్లక్ష్యం ఖరీదు హత్యకు దారి తీసిందని వైసిపి కార్యకర్తలు, ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశమవుతోంది. ఫిర్యాదు అనంతరం 15 రోజుల తరువాత హిందూపురం ప్రెస్‌క్లబ్‌లో రాము విలేకరుల సమావేశంలో మాట్లాడిన వీడియో దృశ్యాలు ప్రస్తుతం సోషియల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తనను చంపుతానని కొందరు కొడలి పట్టుకుని తిరిగారని వారితో తనకు ప్రాణహాని వుందని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరడం జరిగింది. కేసు నమోదు చేయకుండా అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్ సిఐ జిటి నాయుడు తీవ్ర వివక్ష చూపారని రాము విలేకరులకు చెప్పిన వీడియో అందరిని కలిచివేస్తున్నాయి. అంతేకాకుండా ఎంఎల్‌సి, ఆయన పిఎపై కూడా ఆరోపణలు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించారని పోలీసుశాఖపై తీవ్ర దుమారం వచ్చిన తరువాత పోలీసు ఉన్నతాధికారులు హత్య ఘటనను తీవ్రంగా పరిగణిస్తూ సిఐ నాయుడు, ఎస్ఐ కరీంను నిన్నటి రోజు విఆర్‌కు పంపారు. మరోవైపు ఈ కేసులో కీలక నిందితులు వరుణ్, నాగుడు కోసం పోలీసు బృందాలు ముమ్మరంగా వేట కొనసాగిస్తున్నాయి. వరుణ్‌పై గతంలో కర్నాటక, హిందూపురం పోలీసుస్టేషన్‌లో డెకాయిట్ కేసులు వున్నట్లు తెలిసింది. కిరాయి హంతకులకు సుపారి ఇచ్చి దారుణ హత్య చేయించిన వారు ఎవరో అన్న కోణంలో దర్యాప్తు సాగుతోందని పోలీసు వర్గాలు తెలిపాయి. కీలక నిందితులు చిక్కితేనే డెత్ మిస్టరీ వీడుతుందని పేర్కొన్నారు. ఇదిలా వుండగా రాము అంత్యక్రియలు భారీ జనసందోహం మధ్య జరిగాయి. కెనడాలో నివసిస్తున్న మృతుని అక్క అంత్యక్రియలకు వచ్చిన సందర భ్రంగా మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమ కుటుంబానికి న్యాయం చేయాలని, తాము ఎప్పటికి వైఎస్ఆర్‌సిపిని వీడబోమన్నారు. కాగా మృతుని కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆ పార్టీ రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం ఉదయం చౌళూరు గ్రామానికి వస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పెద్దసంఖ్యలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు.

మాది బిజినెస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం

- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రాన్ని మూడేళ్లుగా నెంబర్‌వన్‌గా నిలిపాం
- హైదరాబాద్-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌తో జిల్లా కనీవిని ఎరుగని అభివృద్ధికి అవకాశం
- వ్యాపారస్తులపై పన్నుల భారాన్ని మోపబోము
- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, శాసన సభ వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, హాజరైన వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

వ్యాపారస్తులను దోచుకునే వారిలాగా కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా చూసే ప్రభుత్వం నేడు అధికారంలో ఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, శాసన సభ వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. గతంలో జై జవాన్-జై కిసాన్ నినాదాల ద్వారా స్థానికులను, రైతులను సమాజంలో ఉన్నతంగా చూసినట్టుగా నేడు రాష్ట్ర ప్రభుత్వం వ్యాపారస్తులను అంతే ఉన్నతంగా చూస్తోందన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక జడ్పి సమావేశ మందిరంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా వాణిజ్య సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి షాశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ గిరిజ శంకర్, ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, నాటక అకాడమి చైర్‌పర్సన్ హరిత, పాలిసీ కమిషనర్ రవి శంకర్, సేల్స్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ జె.నీరజ, వ్యాపార సంస్థలు, సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులను ఉద్దేశించి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విధానపరంగా తీసుకుంటున్న చర్యల కారణంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్ర పరంగా మూడేళ్లు నెంబవర్ వన్‌గా నిలుస్తూ వస్తోందన్నారు. ఎగుమతుల్లో మూడేళ్ల కాలంలో 7వ స్థానం నుంచి 4వ స్థానానికి ఎగబాకిందన్నారు. వ్యాపార వేత్తలకు నైపుణ్యం కలిగిన సిబ్బందిని అందించేందుకు నియోజకవర్గానికి ఒక స్కిల్ డెవలప్‌మెంట్ హబ్ ఏర్పాటు చేసి ప్రాంతీయ పరిశ్రమలకు అవసరమైన నిపుణులను తయారు చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. మొదట ఫేజ్‌లో 66 స్కిల్ డెవలప్‌మెంట్ హబ్‌లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లాకు ఒక సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయనున్నామన్నారు.

జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ :

అనంతపురం జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, కేవలం అనంతపురం-కర్నూలు రెండు జిల్లాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి హైదరాబాద్-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకొచ్చామన్నారు. దేశంలో రెండు జిల్లా లకోసం ఏర్పడుతున్న పారిశ్రామిక కారిడార్ ఎక్కడా లేదని తెలిపారు. ఇప్పటికే కియా, సిమెంట్-స్టీల్ పరిశ్రమలున్న జిల్లాలో ముందు ముందు ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హబ్ తరహాలో పారిశ్రామిక అభివృద్ధి కనిపించనుందన్నారు.

పన్నుల భారాన్ని మోపబోము :

వ్యాపారస్తులపై పన్నుల భారాన్ని తగ్గించేందుకు చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జిఎస్టీ సమావేశాల్లో కేంద్రంలో మాట్లాడి చింతపండు, నాపరాయి, మామిడి పండ్లు, గుజ్జులపై జిఎస్‌టి తగ్గించడంలో సఫలీకృతమయ్యామన్నారు. రాష్ట్రంలో కమర్షియల్ ట్యాక్స్ శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. పెద్ద పన్ను చెల్లింపుదారుల కోసం రాష్ట్రస్థాయిలో, డివిజనల్ స్థాయిలో ఎల్టీఓలను నియమించామన్నారు. అడిట్ వింగ్‌ను సెపరేట్ చేసి, సూతన సర్కిల్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇక నుంచి జిల్లా స్థాయిలో ప్రతి మూడు నెలలకోసారి సలహా మండలి సమావేశం నిర్వహించి పన్ను చెల్లింపు దారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డిలు తమ ప్రాంతాల్లో వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు లేవనెత్తారు.

గార్మెంట్స్ కూలీలను ఇబ్బంది పెట్టొద్దు : ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం గార్మెంట్స్ పరిశ్రమకు ప్రసిద్ధి. ఎంతో మంది బళ్లారి నుంచి ముడి వస్త్రం తెచ్చుకుని కూలీకి బట్టలుగా కుట్టి తిరిగి బళ్లారికి తీసుకెళ్తారు. వారికి దక్కేదల్లా కూలీ డబ్బులు మాత్రమే. వారిపై కూడా ట్యాక్స్ అధికారులు దాడులు చేసి పెద్ద ఎత్తున ఫైన్లు వేస్తున్నారు. నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్ణాటక నుంచి ఉప్పు, పప్పు కొనుగోలు చేసేవాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. కూలీలపై, సామాన్యులపై పన్నుల దాడి తగదన్నారు.

పన్నులు భారం కాకూడదు : ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

పామిడి, ఉరవకొండ ప్రాంతాల్లో జీన్స్, నైటీలు కుట్టు కూలీలు సైతం ఇదే సమస్య ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న నేత కార్మికులను అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. ఏ పన్ను అయినా విపరీతంగా పెంచి ఆదాయం పెంచుకోవాలి అని చూడటం వల్ల ఇబ్బందులు వస్తాయి. పన్నుల భారం తక్కువగా ఉంటే ప్రతివాడూ చెల్లించేందుకు మొగ్గు చూబుతాడు. ఎక్కువ పన్నులు కట్టాల్సి వస్తే ఎగ్గొట్టి దారులు వెతుకుతారు. ఎంత పన్ను భారం తగ్గిస్తే ఎంత ఆదాయం పెంచుకోవచ్చు అనే కోణంలో ఆలోచించాలన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

- రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్

కార్యక్రమానికి హాజరైన జిల్లా అధికారులు తదితరులు
◀మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీచరణ్, పక్కన కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

పేద ప్రజలకు వైద్యం మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ విధానంపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషాశ్రీచరణ్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫ్యామిలీ డాక్టర్ అంటే డబ్బులున్న వారికి మాత్రమే కాదని, పేదల ఆరోగ్యాన్ని కూడా ఎప్పటికప్పుడు పరీక్షించే వైద్యులు ఉండాలనే ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ద్వారా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు వైద్యుల బృందాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. వారిలో ఒకరు ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు వైద యం అందిస్తారని, మరొకరు గ్రామీణ స్థాయిలో పర్యటిస్తూ డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తారని తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంత్రి ఉషాశ్రీ చరణ్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిలు ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రరమంపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. 44 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ద్వారా తీవ్ర, సాధారణ ఆరోగ్యసమస్యలు, గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు, అంటు వ్యాధుల నివారణ, వృద్ధులకు ఆరోగ్య పరిరక్షణ, మానసిక డీఅడిక్షన్, పోషకాహార కౌన్సిలింగ్ సేవలు అందించనున్నామన్నారు. 67 రకాల మందులు, 14 రకాల డయాగ్నోస్టిక్ పరీక్షలు, టెలీ మెడిసిన్, రిఫరల్ మెకానిజం, రిఫరల్ మేనేజ్‌మెంట్ వంటి సేవలు ప్రజలకు అందుబాటులో ఉండనున్నాయన్నారు. ఎమ్మెఎల్ హెచ్‌లు, ఏఎన్ఎంలు ఆరోగ్య మిత్రగా వ్యవహరిస్తారన్నారు. ప్రతి కుటుంబ వైద్యుని మొబైల్ నెంబర్లు విలేజ్ క్లీనిక్‌లో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.విశ్వనాథయ్య, డీఐఓ డా.యుగంధర్, డీఐపిఆర్ఓ గురుస్వామి, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, డెమో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమాజ హితం కోసమే

ఆర్‌టిఐ చట్టాన్ని వినియోగించాలి

-జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలి -రాష్ట్ర ఆర్‌టిఐ కమీషనర్ బి.వి.రమణకుమార్

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్‌టిఐ కమీషనర్ బి.వి.రమణకుమార్

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆర్‌టిఐ దరఖాస్తు దారులు సమాజ హితం కోసమే ఆర్‌టిఐ చట్టాని వినియోగించాలని రాష్ట్ర ఆర్‌టిఐ కమీషనర్ బి.వి.రమణకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు సమాచార హక్కు చట్టం అమలుతీరుపై కమీషనర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, అడిషనల్ ఎస్‌పి రామకృష్ణ ప్రసాద్, డిఆర్ఓ కొండయ్య, కదిరి డిఎస్‌పి భవ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, జిల్లాలో సమాచార హక్కు చట్టం పక్కాగా అమలు చేయాలని, దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని ఆర్‌బిఐ నిబంధనల మేరకు నిర్దిష్ట గడువులోగా అందించాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారితనం పెంపొందించేందుకు ప్రభుత్వ కార్యకలాపాల సమాచారాన్ని ఎటువంటి గోప్యత లేకుండా ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో సమాచార హక్కు చట్టం ఏర్పడిందన్నారు. ప్రజా ధనంతో చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలను తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని, ఈ విసాలపై అడిగే సమాచారాన్ని జాప్యం లేకుండా అందించాలన్నారు. అన్ని ప్రభుత్వం కార్యాలయాల్లో సెక్షన్ 4(1బి)లో పొందుపరచిన 17 అంశాలను తూ.చ. తప్పకుండా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా కార్యాలయాల ముందు పౌరసమాచార అధికారి పేరు, అప్పిలేట్ అధికారి పేరు, ఫోన్ నెంబర్, అందిస్తున్న సేవలకు సంబంధించి పూర్తి స్థాయి సమాచారాన్ని తెలుపుతూ బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి నెలా మూడో శుక్రవారం సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై ప్రభుత్వ కార్యాలయాల్లో సమీక్షా సమావేశం నిర్వహించి సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భూ సంబంధ సమస్యలకు సంబంధించి వస్తున్న ఆర్‌టిఐ దరఖాస్తులపై రికార్డులు లేవని, తప్పించుకోకుండా బాధితులకున్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆర్‌టిఐ దరఖాస్తుదారులు కూడా సమాజ హితం కోసం సమాచార హక్కు చట్టం వినియోగించాలని కమీషనర్ పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ద్వారా పరిపాలన, పారదర్శకత పెరిగిందని, ఎక్కడా దోష్యత లేకుండా సరైన సమాచారాన్ని ప్రజలకు అందజేస్తున్నామన్నారు. ఆర్‌టిఐ చట్టాన్ని సరైన మార్గంలో వినియోగించకుంటే సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో సమాచార హక్కు చట్టం అమలుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతందని తెలిపారు. డిఆర్ఓ నోడల్ ఆఫీసర్‌గా జిల్లాలో సమాచార హక్కు చట్టం పట్టిష్టంగా అమలు చేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, ధర్మావరం ఆర్‌డిఓ తిప్పేనాయక్, సంబందిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

పార్థసారథి నోరు అదుపులో పెట్టకో..

- జగనన్నను విమర్శించే స్థాయి నీదా..
- తెలుగుదేశం పార్టీకి పుట్టగతులు ఉండవు
- బెర్తు ఖరారు కోసం నిందలు వేస్తావా..?
- ప్రజలు చీదరించినా మీకు సిగ్గు లేదా..!
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్ నారాయణ

పెనుకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త

పార్థసారథి నోరు అదుపులో పెట్టుకో.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీకుందా..? అంటూ పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ ప్రశ్నించారు. సోమవారం పట్టణంలోని 8వ వార్డు పరిధిలోని మారుతి నగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కౌన్సిలర్ ఫర్జియా భానుతో కిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యేపై ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పూల వర్షం కురిపించి అపూర్వ స్వాగతం పలికారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ కిట్లను అందజేశారు. ప్రతి కుటుంబానికి నవరత్న పథకాలు వివరిస్తూ లబ్ది పొందని వారికి ఎందుకు రాలేదో తెలుసుకుని తక్షణం పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి ఆదేశిస్తూ గడపగడపకు తిరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ అభివృద్ధి రెండు సమానంగా చేసుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు. ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పార్థసారథి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడం తగదన్నారు. కియా పరిశ్రమ కోసం భూ సేకరణలో రైతులకు రూ.10లక్షలు పరిహ్యారం ఇచ్చి, భూమి చదును చేసేందుకు ఎల్ అండ్ టి కంపెనీకి ఎకరాకు రూ.30 లక్షలు మీ ప్రభుత్వం ఇవ్వలేదా అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు, లోకేష్ మీరు ఈ దందాలో ముడుపులు తీసుకోలేదా అని ఆయన ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించే 2019 ఎన్నికల్లో వైకాపా జెండా ఎగురవేశారన్నారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం హయాంలోనే పెనుకొండ పట్టణంలో నాలుగు వరుసల రోడ్లనిర్మాణం, కొండపైకి రోడ్డు ఇతర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

ధనార్జనే ధ్యేయంగా రాష్ట్రాన్ని పాలించి అప్పుల పాలు చేసిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా అఖండ మెజార్టీతో తిరిగి అధికారం చేపడుతుందని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి, నగర పంచాయితీ చైర్మన్ ఉమర్‌ఫరూక్, వైస్ చైర్మన్లు అనిల్‌కుమార్, జయశంకర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ నాగలూరు బాబు, పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు, ఎంపిడిఓ శివశంకరప్ప, నగర పంచాయితీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, కౌన్సిలర్లు బోయ బాబు, శ్రీరాములు, రఘునాథరెడ్డి, క్రిష్ణప్ప, ఫరీద్, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపండి

- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:

అధికారులు స్పందన అర్జీలపై నిర్లక్ష్యం వీడి నాణ్యమైన పరిష్కారం చూపించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తోపాటు డిఆర్ఓ కొండయ్య పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, వివిధ శాఖల అధికారులతో కలసి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో అర్జీలను స్వీకరించారు. ఈ మేరకు 244 అర్జీలను ప్రజల నుండి స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు సత్వరం పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల అధికారులతో మాట్లాడుతూ, ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, రీ ఓపెన్ కాటగిరిలో అర్జీలు మళ్ళీమళ్ళీ రాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. వివిధ కోర్టు కేసులకు సంబంధించి కౌంటర్ ఫైల్ చేయాలని, కౌంటర్ ఫైల్ నందు నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రభుత్వ ప్రాథమిక భవన నిర్మాణ పనలు వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎంపిడిఓలు, తహశీల్దార్‌లు, భవన నిర్మాణపనులలో నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలకు ఖచ్చితంగా ఎండార్స్‌మెంట్ ఉండాలన్నారు.

ఆసియా ఖండంలోనే గొప్ప అకాడమి నాసిన్

- పాలసముద్రం వద్ద నూతన కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు కాబోతోంది
- నాసిన్ పరిశ్రమలో అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
- పాల్గొన్న ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, కలెక్టర్, ఎస్‌పి

4 →

ఆర్‌బికెల ద్వారా రైతులకు సంక్షేమ పథకాలు

సిబ్బందితో మాట్లాడుతున్న అధికారులు

బొమ్మనహాళ్, అక్టోబర్ 10 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో సోమవారం తహశీల్దారు శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా వ్యవసాయ కమిటీ అధికారులు, సివిల్ సప్లై అధికారి నీలి మతోపాటు వారి బృందం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పండించే పంటలను ఈ క్రాప్ బుకింగ్, ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని, అలా చేయించుకుంటే పండించిన పంటలను ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు వచ్చాయని వారు అన్నారు. కొనుగోలు చేయడానికి వ్యవసాయ అధికారులు, సొసైటీ అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి పనిచేయాలని వారు కోరారు. వీ కార్యక్రమంలో వారితోపాటు ఎస్‌డిఐ నాగభూషణ, మండల వ్యవసాయ అధికారి అహ్మద్ బాషా, డిటి భోగన్నగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

నిరసనకు అనుమతి ఇవ్వండి

- తహశీల్దారు శ్రీనివాసులకు మెమోరాండం అందించిన వాల్మీకులు

తహశీల్దారు శ్రీనివాసులకు మెమోరాండం అందిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, అక్టోబర్ 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని వాల్మీకి సోదరులు అక్టోబర్ 12వ తేది వాల్మీకి సోదరులతో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడానికి తహశీల్దారు శ్రీనివాసులు, ఎస్ఐ శివకు రాతపూర్వకమైన మెమోరాండం అందించారు. అనంతరం బోయల మండల సంఘం అధ్యక్షులు వన్నప్ప మాట్లాడుతూ.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బోయలను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం కోసం తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. విజయవాడలో పెనుకొండ నియోజకవర్గానికి చెందిన వాల్మీకి ఈశ్వరయ్య నిరాహార దీక్ష చేస్తున్నారని వారికి మద్దతుగా ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని నిరసన వ్యక్తం చేయాలని రాష్ట్ర వాల్మీకి సంఘం పిలుపు మేరకు 12వ తేది ఉదయం 10 గంటలకు నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. మండల ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల వైఎస్ ఎంపిపి కందేపల్లి రమేష్, జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్ వన్నల్లి రామాంజినేయులు, సర్పంచు గాదిలింగ, అరెసముద్రం రాము, సర్పంచు కృష్ణ, దర్గాహోన్నూరు రామకృష్ణ, మాజీ సర్పంచు దేవన్న, అరెసముద్రం వైస్ ప్రెసిడెంట్ వారితోపాటు బోయ సోదరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో గర్భవతులకు అన్నదానం చేసిన దంపతులు

అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్న దృశ్యం

గోరంట్ల, అక్టోబర్ 10 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో సోమవారం మండలంలోని పుడుగుండ్లపల్లి గ్రామానికి చెందిన శివారెడ్డి, విజయలక్ష్మి దంపతులు గర్భవతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్షద్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా సత్యసాయి చిత్రపటానికి పూజలు వేసి సంకీర్తనల అనంతరం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా దాదాపు వంద మందికిపైగా గర్భవతులతో పాటు ఆసుపత్రి సిబ్బంది, రోగులకు సైతం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భజనమండలి సభ్యులు సుబ్బరాయుడు, వెంకటేష్, రవీంద్రనాథ్‌ఠాగూర్, రత్నమ్మ, సునీత, పాల్గొన్నారు.

వేదావతినదిలోని రహదారిని పరిశీలించిన ఆర్‌అండ్‌బి అధికారులు

వేదావతి రోడ్డును పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం అక్టోబర్ 10 ప్రభాతవార్త, : మండలంలోని వేపులపర్తి దగ్గరవున్న వేదావతి నదిలో రహదారి నీటి ప్రవాహంకు కొట్టుకుపోవడంతో రాకపోకలకు అంతరాయం వుందన్న విషయమై వార్త కథనాలకు స్పందించిన ఆర్‌అండ్‌బి అధికారులు సోమవారం రోడ్డును పరిశీలించి మరమ్మత్తులు చేపట్టడానికి అంచనాలు వేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ యూ.రామాంజినేయులు పాల్గొన్నారు.

మినీ అంగన్‌వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన వైసీపి నాయకులు

భూమి పూజ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం అక్టోబర్ 10 ప్రభాతవార్త, : మండలంలోని కోనాపురం గ్రామంలో మినీ అంగన్‌వాడి కేంద్రం భవన నిర్మాణంకోసం 12 లక్షలు మంజూరు కాగా సోమవారం సర్పంచ్ మల్లెల వనిత, యంపిటీసి సువర్ణమ్మ, ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి, జడ్‌పిటీసి ప్రభావతి, ఎంపిడీఓ వెంకట్‌నాయుడు, జిల్లా సహకార కేంద్ర డైరెక్టర్ యూ రామాంజినేయులు, సీడీపీఓ వనజా అక్కమ్మ, సూపర్‌వైజర్ పద్మజ, స్థానిక నాయకులు, వెంకి భూమిపూజచేసి పనులను ప్రారంభించారు. అనంతరం నాడునేడు పనులను పరిశీలించి, చెత్తనుండి సంపద తయారీకేంద్రందగ్గర చెట్లను నాటారు. అనంతరం ఎంపిడీఓ వెంకట్‌నాయుడు సచివాలయంను తనిఖీచేశారు.

నేడు రొద్దంలో గడపగడక కార్యక్రమం విజయవంతం చేయండి

వైసీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య

రొద్దం, అక్టోబర్ 10 (ప్రభాతవార్త : రొద్దం మండల పరిధిలోని పాతర్లపల్లిగ్రామంలో మంగళవారం నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్‌నారాయణ విచ్చేస్తున్నారని ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, పంచాయతీ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, అనుబంధ సంఘాల కమిటీ మెంబర్లు, యానిమేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొని విజయవంతం చేయాలని వైసీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య కోరారు.

అర్హులందరికి భూ పంపిణీ చేపట్టాలి - సిపిఎం వినతి

వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

చిలమత్తూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త : మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూముల్లో సాగులో వున్న సాగుదారులకు 8వ విడత భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సాగులో వున్న అర్హులందరికి పారదర్శకంగా భూ పంపిణీ చేపట్టాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ దుర్గేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సాగులో వున్న సాగుదారులకు కాకుండా ఇతరుల పేరిట భూములు చేస్తామని దళారులు బయలు దేరారని దీంతో ప్రజల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు అందులో కొందరు విఆర్ఒలు సపటాకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. అదేవిధంగా నిబంధనల ప్రకారం కనీస ప్రకటనగాని ఆరెవెన్యూ గ్రామాల్లో దండోరాలు కాని వేయలేదని ప్రజలు తమదృష్టికి తీసుకొచ్చారని తద్వారా సాగులోవున్న సాగుదారులకు కాకుండా వేరొకరికి మేలు చేసేందుకు ఇలాంటి చర్యలు అవలంభిస్తున్నారన్న అనుమానం కలుగుతోందన్నారు. అలాగే అసైన్‌మెంట్ కమిటీ ఎవరు ఎప్పుడు వేశారో అర్థం కావడంలేదని కావునా అవినీతి జరగడానికి ఆస్కారం వున్నదన్నారు. కావునా పారదర్శకంగా భూ పంపిణీ కార్యక్రమం చేపట్టడానికి అన్ని రాజకీయ ప్రజాసంఘాల నాయకులను మండల స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా భూ పంపిణీ కార్యక్రమం జరిగేలా చూడాలన్నారు. లేని యెడల అక్రమాలు జరగడానికి ఆస్కారం వుందని అలా జరిగితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మినారాయణ, రాము, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని మునిసిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

తనిఖీ నిర్వహిస్తున్న మునిసిపల్ కమిషనర్

రాయదుర్గం, అక్టోబర్ 10 ప్రభాతవార్త : పట్టణంలోని 9,16 వ సచివాలయాలను సోమవారం రాయదుర్గం మునిసిపల్ కమిషనర్ దివాకర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి రికార్డులను , సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. సకాలయంలో సిబ్బంది విధులకు హాజరు కావాలని, యూనిఫామ్ కచ్చితంగా ధరించాలని.. వివిద సమస్యలతో వ్చు ప్రజలతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలని.. స్పందనలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ అప్లైట్ చేయాలని ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వ పథకాలకు సంబంధించి సచివాలయాల పరిధిలో ఉన్న లబ్దిదారులకు అవగాహన కల్పించి అందేలా చూడాలని వార్డు వాలంటీర్లను ఆదేశించారు.

జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరిగా పి. వెంకటరమణబాబు ఏక గ్రీవ ఎంపిక


వెంటరమణ బాబును సన్మానిస్తున్న దృశ్యం

రాయదుర్గం, అక్టోబర్ 10 ప్రభాతవార్త : అనంతపురం జిల్లా కేంద్రంలోని తొగటవీర శత్రియ కళ్యాణ మంటపంలో తొగట వీర శత్రియ సేవా సమితి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎంపికలో రాయదుర్గం పట్టణానికి చెందిన బి. వెంకటరమణను తొగటవీర శత్రియ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తన ఎంపికకు కృషి చేసిన రాయదుర్గం తొగటవీర శత్రియ కులస్తులకు, సభ్యులకు, రాష్ట్రకార్యదర్శి, జిల్లా నాయకత్వానికి బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాయదుర్గం కుల సభ్యులు బి. వెంకటరమణబాబుకు ఘనంగా సన్మానించారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ఎరువుల దుఖానాలను తనిఖీ నిర్వహిస్తున్న ఆర్‌డిఏ

రొద్దం, అక్టోబర్ 10 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని ఎరువుల దుకాణాలను సోమవారం ఆర్‌డిఏ (ఆర్) ఎస్ సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. దుఖానాల్లో రైతులకు అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచి ఎంఆర్‌పి ధరలకే విక్రవియించాలని.. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎరువుల దుఖానాదారులకు హెచ్చరించారు. రొద్దం పిఎసిఎస్ నందు తనిఖీ చేయగా ఎరువుల లైసెన్సు నందు ఓ ఫామ్ జత చేసుకోకపోవడం వలన 36, 46 మెట్రిక్ టన్నుల 2,04,703 రూపాయల విలువైన యూరియా ఎరువు విక్రయాలను నిలుపుదల చేయించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి నివేదిత, ఏఈఓ అజాద్‌లు పాల్గొన్నారు.

ఆక్రమణలకు గురైన డి పట్టా భూములను సంరక్షించండి డిహెచ్‌పిఎస్

అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దళిత నాయకులు

గుడిబండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త : మండల వ్యాప్తంగా ఆక్రమణలకు గురైన డి పట్టా భూములను సంరక్షించాలని డిహెచ్ పిఎస్ నాయకులు హనుమంతు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 16 గ్రామ పంచాయితీ పరిధజలోగల దళిత గ్రామాలలో మాదిగ, మాల, గిరిజనులు జీవనం సాగిస్తున్నారు. గతంలో దుర్భరమైన జీవితాలను గడుపుతున్న వారికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పుణ్యాన ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ప్రజలు సామాజికంగా ఆర్థికంగా జీవనం సాగించడం కోసం మరి ముఖ్యంగా కుల నిర్మూలన కోసం దళిత గిరిజనులకు పల్లెల్లో భూములు మంజూరు చేసే విధంగా పట్టాలు రూపొందించారని, ఆ ట్టాల ఆధారంగా డి పట్టా మంజూరు చేశారని, ఆ భూములకు సంబంధించి గుడిబండ మండల పరిధిలోని 46 దళిత 12 గిరిజన గ్రామాల్లోని భూములను పరిరక్షించాలని కోరుతూ మండల తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూతరాజు, సర్పంచు లక్ష్మినారాయణ, పలు గ్రామాలకు చెందిన దళిత రైతులు పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

అగళి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళి ఎస్సీ కాలనీలో పేకాట జూదం ఆడుతున్న 8 మందిని ఎస్సై లావణ్య సిబ్బంది అరెస్టు చేసి రూ.5100 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో పేకాట జూదం, మట్కా, ఇసుక అక్రమ రవాణా, ఆన్‌లైన్ జూదం, గుట్కా అమ్మకాలు చేసే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాగి గ్రామాల్లో గొడవలు సృష్టించే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు.

వేరుసెనగకు వేరుకుళ్ళు తెగులు

కుళ్ళుతెగులుతో ఎండుతున్న వేరుసెనగ

డి.హిరేహాళ్ అక్టోబరు 10 ప్రభాతవార్త : ప్రధాన వాణిజ్య పంట వేరుసెనగకు వేరుకుళ్ళు తెగులు సోకడంతో అన్నదాతలు మరోసారి కష్టాల కడలిలో కూరుకు పోయారు. డి.హిరేహాళ్ మండలంలోని 16 పంచాయతీల్లో 9500ల ఎకరాల్లో రైతులు వేరుసెనగ పంటను సాగు చేశారు. అతివృష్టితో వేరుసెనగలో వేరుకుళ్ళు సోకడంతో రైతులు మరోసారి ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయారు. అధిక వర్షాలు కురువడంతో భూమిలో తేమ అధికమై పంటకు మేలుచేసే మిత్ర సిలీంద్రంకు నల్ల బూజు సోకుతుంది. చెట్టు వేరుకు బూజుసోకి చెట్టువేరు కుళ్ళి ఎండి దిగుబడి తగ్గింది. ఈ నెల చివరికి వేరుసెనగ తొలిగించేందుకు అన్నదాలు సిద్ధమవుతున్నారు. వేరుసెనగచెట్టుకు వేరుకుళ్ళు తెగులు సోకడంతో కాయ గట్టిపడలేదని కాయలో నీరుచేడంతో నాణ్యత పూర్తిగాతగ్గిందని రైతులు వాపోతున్నారు. ఎకరాకు రూ.30,000లు దాకా వెచ్చించామని అధిక వర్షాల వల్ల పెట్టుబడి కూడా దక్కడంలేదని వేరుసెనగ రైతులు లబోదిబో మంటున్నారు. పశువులకు మేతకూడా దక్కకుండా పోయిందని, ప్రతిఏటా అతివృష్టి, అనావృష్టి వల్ల వేరుసెనగలో నష్టపోతున్నామని, వర్షాధారంగా అనువైన పంటని వేరుసెనగను సాగుచేస్తే ప్రకృతి కన్నెర్రచేసి దెబ్బ తీస్తోందని వ్యవసాయంలో తమ పరిస్థితి దుర్భరంగా మారిందని అన్నదాతలు వాపోతున్నారు. వేరుసెనగ సాగుతో నష్ట పోయిన తమను ప్రభుత్వం ఆదుకుని పంట నష్ట పరిహారం మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై మండల వ్యవసాయాధికారి క్రిష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ అధిక తేమతో పంటకు నల్లబూజు సోకిందన్నారు. పంట కోత దశకు చేరుకుందని పంటకు మేలుచేసే సిలీంద్రం అధిక తేమకు తట్టుకోలేక పోవడంతో వేరుకుళ్ళు పంటను ఆసించిందని ఆయన తెలిపిరు. దీంతో కాయ నాణ్యత తగ్గుతుందని పంట దిగబడి సైతం తగ్గే అవకాశం అధికంగా ఉంటుందన్నారు,

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న సర్పంచు, సిబ్బంది

డి.హిరేహాళ్ అక్టోబరు 10 ప్రభాతవార్త : మండలంలోని సోమలాపురం గ్రామంలో మంగలి శివమ్మ (25) సోమవారం అనారోగ్యంతో మరణించింది. మృతురాలి దహన సంస్కారాల కోసం ప్రభుత్వం అందించే తక్షణ ఆర్థిక సహాయం రూ.10వేలు గ్రామ సర్పంచు సుదర్శన్ రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంటు అర్జున్‌దాస్, సచివాలయ సిబ్బందితో కలసి ఆమె కుటంబ సభ్యులకు అందించారు. అకాల మరణం పొందినందుకు వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా రూ.1లక్ష మృతురాలి కుటుంబ సభ్యుల ఖాతాలో జమచేయడం జరుగుతుందని సర్పంచు వారికి తెలిపారు.

గర్భవతులకు వైద్య పరీక్షలు

గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రొద్దం, అక్టోబర్ 10 ప్రభాతవార్త : రొద్దం ప్రాథమకి ఆరోగ్య కేంద్రంలో పిఎం.ఎస్‌పిఎం కార్యక్రమంలో భాగంగా వైదు ్యలు జగదీష్ బాబు సోమవారం గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన 51 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఐదు మంది గర్భవతులకు స్కానింగ్ కోసం రేఫర్ చేశారు. అనంతరం గర్భవతులు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, తీసుకోవాల్సిన ఆహార పౌష్టికాహారం ఆరోగ్య సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కె. విజయలక్ష్మీ, సూపర్‌వైజర్ అలివేలమ్మ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ తీగ తగిలి మహిళ మృతి

- కెఇబి కార్యాలయం ముందు ధర్నా

మృతి చెందిన మంగళ గౌరమ్మ

పావగడ, అక్టోబర్ 10 ప్రభాతవార్త : పావగడ తాలూకాలోని కెంచనహళ్లి గ్రామానికి చెందిన మంగళగౌరమ్మ (26) అనే వివాహిత సోమవారం విద్యుత్ తీగలు తగిలి మృతి చెందడంతో ఆ గ్రామస్తులు పావగడ పట్టణంలోని కెఈబి కార్యాలయం ముందు మృతదేహంతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు మాట్లాడుతూ.. కెంచమ్మనహళ్లిలో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూన్నయని మూడు సంవత్సరాల నుంచి కెఈబి అధికారులకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. సోమవారం పశువులను మేపుకొచ్చేందుకు వెళ్లిన మంగళగౌరమ్మ తలకు విద్యుత్ తీగలు తగలడంతో మృతి చెందిందన్నారు. సంబంధిత విద్యుత్ అధికారులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, ఆ కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాల నుంచి విద్యుత్ అధికారులకు చెబుతున్నా పట్టించుకోలేదన్నారు.

దేవాలయ పునర్నిర్మాణానికి సహకరిస్తాం

మాట్లాడుతున్న గ్రామస్తులు

గుడిబండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని పిసిగిరి గ్రామంలో వెలసిన అతి పురాతనమైన శ్రీ వీరభద్రస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులు సహాయ సహకారాలు అందిస్తామని ఆ గ్రామ పెద్దలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ ఆవరణంలో సోమవారం దేవాలయ కమిటీ సభ్యుల సమావేశంనిర్వహించారు. ఈసందర్భంగా కమిటీసభ్యులు మాట్లాడుతూ.. దేవాలయ భక్తులు ఎక్కువశాతం కర్ణాటకరాష్ట్రంలో ఉన్నామని అర్చకులు మాత్రం ఇక్కడే ఉన్నారని అయినా దేవాలయం పూర్తిగా శిథిలా వస్తలో ఉన్నందున ఏ పూజ కార్యక్రమాలు జరుపుకొనుటకు సాధ్యం కాదన్నారు. ప్రస్తుతం భక్తాదులు ఆలయ నిర్మాణానికి పూజ కార్యక్రమాలకు ముందుకు వస్తున్న తరుణంలో స్థానికంగా గ్రామస్తులు సహాయసహకారాలు అందించాలని అలాగే వచ్చే కార్తీక మాసంలో పెద్ద ఎత్తున హోమం ఇతర పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరగా స్పందించిన గ్రామ పెద్ద కేటి యంజారేగౌడ్ మాట్లాడుతూ.. ఈ దేవాలయం మన అందరిదని ఆలయ పునర్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వీరభద్రస్వామి, గౌరవ అధ్యక్షులు ఎం.నాగభూషణ్, ఉపాధ్యక్షులు వీరభద్రయ్య, ప్రధాన కార్యదర్శి స్వామి, కోశాధికారి ఉమేష్, తిప్పేస్వామి, అమృతేష్, దేవరాజ్, రాజశేఖర్, గ్రామస్తులు గుండయ్య పాల్గొన్నారు.

గడపగడప కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

శెట్టూరు, అక్టోబర్10ప్రభాతవార్త : మండలం అయ్యగార్లపల్లి గ్రామ పంచాయితీలో మంగళవారం ఉదయం 6 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానికఅధికారులు, నాయకులుఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీచరణ్ పాల్గొంటున్నారు. మండలంలోని ప్రభుత్వ అధికారులుగ్రామసచివాలయసిబ్బంది, నాయకులు అందరూకలిసిపాల్గని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్తానిక జడ్పిటిసి కె.మంజునాథ్, సర్పంచు కె.భారతి, ఎంపిపి లక్ష్మిదేవి, సోమనాథ్‌రెడ్డిలు ఒకప్రకటనలో తెలిపారు.

రైతుల మేలు కోసం ప్రభుత్వం పాదర్శకంగా వ్యవహరించాలి

- మాజీ ఎమ్మెల్యే మంత్రి కాలవ శ్రీనివాసులు

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, అక్టోబర్ 10 ప్రభాతవార్త : పట్టణంలో ఏర్పాటు చేస్తామంటున్న సోలార్ ప్రాజెక్ట్ అమలు తీరుపై తాను వ్యక్తం చేసిన అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయలేదని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన రాయదుర్గంలోని తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. సోలార్ పార్కు ఏర్పాటును తాము వ్యతిరేకించడం లేదని, దాని అమలు తీరు పలు అనుమానాలను కలిగిస్తోందన్నారు. రైతులకు ప్రజలకు దానిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. సదరు ప్రాజెక్టుపై తాను రెండు రోజుల క్రితం మూడు అనుమానాలను పత్రికా ముఖంగా వ్యక్తం చేశారన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు సోలార్ పార్కుల నిర్మాణం కోసం రైతుల నుంచి భూములను కొన్నారే గానీ, లీజు ప్రతిపాదనలు తీసుకోలేదన్నారు. 2015 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోలార్ పవర్ కార్పొరేషన్ పేరుతో ప్రభుత్వం ఒక సంస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఈసంస్థ దాదాపు 4 వేల మోగా వాట్లతో రాష్ట్రంలో 6 వివిధ ప్రాంతాల్లో సోలార్‌పార్కులను అభివృద్ధి చేసిందన్నారు. అలాంటి సంస్థ ద్వారా ఎందుకు భూములను సేకరించడం లేదని ఆయన ప్రశ్నించారు. అదీ కాకపోతే ఏ.పీ.ఐ.ఐ.సి ద్వారా ఎందుకు భూములను కోనుగోలు చేయలేదన్నారు. ఏ.పి.ఐ.ఐ.సి కి వేల కోట్లతో ప్రాజెక్టులు చేపట్టిన అనుభవం ఉందన్నారు. ఇలాంటి పెద్ద సంస్థలను వదలి, ఆర్థికంగా పరిపుష్టం లేని, సోలార్ ప్రాజెక్టు నిర్మాణాల్లో ఎటువంటి అనుభవం లేని నెడ్ క్యాప్ అనే చిన్న సంస్థకు రాయదుర్గం సోలారు పార్కు బాధ్యలను అప్పగించడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. దాదాపు 15 వేల ఎకరాల రైతు భూములు సేకరించి, వాటిని అదాని సంస్థకు అప్పజెప్పి తద్వారా వచ్చిన డబ్బులను రైతులకు ఇవ్వడం, ఇటువంటి ప్రక్రియలో నెడ్ క్యాప్ సంస్థకు ఎటువంటి అనుభవం లేదన్నారు. భూసేకరణ, పారిశ్రామిక పార్కుల ఏర్పాటులో అనుభవమున్న సోలార్ పవర్ కార్పొరేషన్ లేదా ఏ..పి.ఐ.ఐ.సి లాంటి పెద్ద సంస్థలనకు రంగంలోకి దింపి. రైతుల భూములను కోనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోలార్ ప్రాజెక్ట్ కోసం రైతులు ఇచ్చిన భూములకు నెడ్ క్యాప్ సంస్థ డైరెక్టర్ రమణారెడ్డి, ఏ.పీ.ఐ.ఐ.సి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి లలో ఏవరు గ్యారెంటి ఉంటారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసులేటి నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ళ పురుషోత్తం, నియోకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, మండల కన్వీనర్ కురుబ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాము అంత్యక్రియలు

రామకృష్ణారెడ్డి అంతిమయాత్ర

హిందూపురం టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త :వైకాపా నేత చౌళూరు రామకృష్ణారెడ్డి అంత్యక్రియలు సోమవారం ముగిశాయి. శనివారం రాత్రి రామకృష్ణారెడ్డి హత్యకు గురైన విషయం తెలిసిందే. మృతుని సోదరి కెనడాలో వుండడంతో ఆమె సోమవారం తెల్లవారుజామున స్వగ్రామానికి చేరుకుంది. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు ఏపి ఆగ్రోస్‌చైర్మన్ నవీన్‌నిశ్చల్, వైకాపా నేత కొండూరు వేణుగోపాలరెడ్డి, జెడ్‌పివైస్‌చైర్మన్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అంత్యక్రియల సమయంలో కుటుంబసభ్యులు రోధించడం అందరిని కలిచివేసింది.

అప్పుల బాధతాళ లేక వ్యక్తి ఆత్మహత్య

03ATP10.qxd:03ATP10.qxd 11/10/22 10:51 PM Page 1

అనంత మేయర్ స్పందించిన తీరు హర్షనీయం

- ప్రెస్‌క్లబ్ సమీపంలో వీధిలైట్లు పడటం లేదు సార్..! - అన్న గంట సమయం ఇవ్వండి.. మా సిబ్బంది వచ్చి బాగు చేస్తారు.. ఫోన్‌లో మేయర్

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం ప్రెస్‌క్లబ్ సమీపంలో రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్‌ఓబి) నిర్మాణపు పనుల్లో ఉన్నందున వాహనాల రద్దీ విపరీతంగా ఉంది. రద్దీ ప్రాంతం కావడంతో అక్కడక్కడా ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఒక పాత్రికేయుడు మేయర్ వసీంకు ఫోన్ చేసి సార్.. క్లాక్ టవర్ నుంచి ప్రెస్ క్లబ్ వరకు 3 వీధిలైట్లు పని చేయడం లేదు. బాగు చేయించండి అని పరిస్థితిని తెలియజేశాడు. వెంటనే అనంత కార్పోరేషణ్ ఎఇ నుంచి కంప్లైంట్ చేసిన పాత్రికేయునికి ఫోన్ వచ్చింది. బ్రదర్ మేయర్ ఫోన్ చేశారు.. వెంటనే సమస్యను పరిష్కరిస్తాం.. భోజన విరామం తర్వాత మా సిబ్బంది ఈ సమస్యను పరిష్కరిస్తారని ఎఇ తెలియజేశారు. గంట వ్యవధిలోనే మేయర్ వ్యక్తిగత సహాయకులు ఒకరు ఫిర్యాదు చేసిన వ్యక్తికి ఫోన్ చేశారు. మేయర్ సార్ ఫోన్ చేయమన్నారు. సమస్య పరిష్కారం అయిందా..? పరిష్కారం కాకుంటే మాకు తెలియ జేయండి మరో విధంగా భావించవద్దని తెలియ జేశారు. మరో 15 నిమిషాల వ్యవధిలో ఎఇ సాయినాథ్ కార్పోరేషన్ సిబ్బంది దిని పంపి వీధిలైట్లు బాగు చేయించారు. ఈ సమస్యను అధికారులకు తెలియ జేయడం వేరే.. పరిష్కారం అయ్యేంత వరకు మేయర్ చేసి న ఫాల్లో అప్‌పై చిరు వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మేయర్ మహ్మద్ వసీం

ఈ నెల 12న యువ ఉత్సవ్ కార్యక్రమం - ముఖ్య అతిథులుగా మంత్రి, ఎమ్మెల్యేలు రాక

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర అనంతపురం ఆధ్వర్యంలో ఈ నెల 12 జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ సందీప్‌కుమార్, డిడిఓ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ స్త్రీ శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. సాయంత్రం నిర్వహించే ముగింపు కార్యక్రమానికి అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విచ్చేసి ఈ సందర్భంగా నిర్వహించే కల్చరల్ గ్రూప్ డాన్స్, ఉపన్యాస, యంగ్ ఆర్టిస్ట్, ఫోటోగ్రఫీ, పెయింటింగ్, యువ సంవాద్ పోటీలలో గెలుపొందిన యువతీ యువకులకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలను బహుకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా నుంచి దాదాపు 300 మంది యువతీ యువకులు, ప్రభుత్వ ప్రతి నిధులు, అధికారులు పాల్గొంటారన్నారు. ఆహ్వానము ఈ కార్యక్రమానికి ప్రింట్ అండ్ ఎల క్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విచ్చేసి తమ అమూల్య మైన సహాయ సహకారాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు.

యువ ఉత్సవ కార్యక్రమానికి మంత్రిని ఆహ్వానిస్తున్న దృశ్యం

అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి

ఆత్మకూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని సనప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతి పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గౌతమ్‌రెడ్డి,వినీతరెడ్డి నగదు బహుమతి అందజేశారు.సనప హైస్కూల్‌లో చదివి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో అధిక మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ,తృతీయ శ్రేణులలో ఉత్తీర్ణులలైన మహాలక్ష్మి,శ్రావణీ, రవితేజ విద్యార్థులకు రూ, 5116,రూ,2500,రూ1500 నగదు బహుమతిని గౌతమ్‌రెడ్డి,వినీత రెడ్డిలు విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఇష్టపూర్వకంగా చదివితే ఉన్నత స్థానాలకు వెళ్ళి మంచి స్థాయిలో స్థిరపడతారని,విద్యార్థులు సక్రమం గా స్కూల్‌కు వచ్చి ఉపాధ్యాయులు భోధించే పాఠాలును శ్రద్ధగా చదివితే విద్యాలో ఉన్నత స్థాయిలో ఉంటారని విద్యార్థులకు తెలియజేశారు. ప్రధానో పాధ్యయుడు రామాంజినేయులు ప్రసంగిస్తూ ఇలాంటి ప్రోత్సహకర కార్యక్రమాలు చేయడం ఎంతో మంచిదని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల పిల్లలు ప్రేరణ పొంది మంచి మార్కులు సాధించడానికి అవకాశం ఉంటుం దన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహకర బహుమతులు అందించిన గౌతమ్‌రెడ్డి దంప తులను అభినందిం చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనూ రాధ, రమణారెడ్డి, ప్రభాకర్, లలిత, చంద్రకళ, రామమోహన్, తిమ్మప్ప,పిడి నాగరాజు, మురళి, సరస్వతి, హరిత, కవిత,శ్రీని వాసులు, మదన్‌మోహన్,నాన్ టీచి ంగ్ సిబ్బంది సుధ, ఆచారి,కుసుమ కుమారి,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తున్న దృశ్యం

రాష్ట్ర బెస్త సాధికార విభాగం కార్యవర్గ సభ్యులు మేకా షణ్ముఖ

అనంతపురం అర్బన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం మాజీ శాసన సభ్యులు ప్రభాకర్‌చౌదరిని రాష్ట్ర బెస్త సాధికార విభాగం కార్యవర్గ సభ్యులు మేకా షణ్ముఖ మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు రాష్ట్ర కార్యవర్గంలో చోటుకల్పించినందుకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయ నను శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి సత్కరించారు. తమపైన విశ్వాసం ఉంచి ఈ గురుతర బాధ్యతలు అప్పగించడంతో ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా, ప్రభాకర్ చౌదరిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, రాష్ట్ర మేకల గొర్రెల కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ శివబాల, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి తేజశ్విణి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కూచిహరి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ముక్తియార్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి బంగినాగ, శోభ, బెస్త శంకర్, బెస్త వెంకటేష్, బెస్త అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మేకా షణ్ముఖకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రభాకర్ చౌదరి

బాధితురాలికి వైఎస్ఆర్ భీమా పంపిణీ

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త

60వ సచివాలయం పరిధిలో గల యువజన కాలనీలో గల డి. రమణ సహజ మరణం పొందిన కారణంగా రమణ భార్య భాగ్య లక్ష్మికి వైఎస్ఆర్ భీమా పథకం కింద రూ.లక్ష 41వ డివిజన్ కార్పోరేటర్ గోగుల లక్ష్మిదేవి, కన్వీనర్ రాధాకృష్ణ చేతుల మీదు గా అందించారు. ఈ కార్యక్రమ ంలో వార్డు సంక్షేమ అభివృద్ధి కార్యదర్శి వి.లక్ష్మినారాయణ, అడ్మిన్ రమేష్, విఆర్ఓ అనుజాత, ఎ.ఎస్.ఎం జ్యోతి, రాజేశ్వరి, ఆప్రా, మంజుల, గీత, ప్రతిభ, కృష్ణవేణి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధితు రాలికి వైఎస్ఆర్ భీమాను అందజేస్తున్న కార్పోరేటర్

రైతు భరోసా కేంద్రంను సందర్శించిన జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్

ఆత్మకూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆత్మ కూరు, పంపనూరులో గల రైతు భరోసా కేంద్రాలను సోమవారం జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పంట నమోదు చేయించిన ప్రతి రైతు ఆర్‌బికెలో తప్పని సరిగా ఈ కెవైసీ చేయించుకో వాలని సూచించారు.లేకుంటే ప్రభుత్వ పథకాలు వర్తించవని తెలిపారు.మండలంలో 65 శాతం మాత్రమే ఈ కెవైసీ పూర్తి అయినదని,కావున మిగిలిన రైతులు 12వ తేది చివరి తేది అని రైతులందురుఈ కెవైసీ చేయి ంచుకోవాల న్నారు. ఆర్‌బికె సిబ్బంది అందుబా టులో వుండి 12వ తేది లోపల 100 శాతం పూర్తిచేయాలని, లేకుంటే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరిం చారు. ఈకెవైసీ పూర్తి చేసుకున్న రైతులకు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ వెంకటరాముడు,ఎఓ శంకర్‌లాల్,యంపిపి హేమలత, ఆత్మకూరు సర్పంచ్ వరలక్ష్మి,ఎఈఓ సుజిత,ఆర్‌బికె సిబ్బంది భాగ్య,ఆశు, శోభా రాణి,వాలంటీర్లు,రైతులు పాల్గొన్నారు.

రైతులకు రశీదులు అందిస్తున్న వ్యవసాయాధికారులు

రౌడీషీటర్లుకు కౌన్సెలింగ్ నిర్వహించిన సీఐ

ఆత్మకూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త

మండలంలోని రౌడీషీలర్లుకు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఇటుకపల్లి సీఐ మురళీధర్‌రెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు.సీఐ మాట్లాడుతూ గ్రామాల్లోఎవ్వరైన అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినా,ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టించినా కక్షలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామాల్లో శాంతి భద్రతకు భంగం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.కార్యక్రమంలో స్థానిక యస్ఐ శ్రీనివాసులు,పోలీసులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లుకు కౌన్సిలింగ్ చేస్తున్న సీఐ

కూడేరు సర్వేయర్ పై చర్యలు తీసుకోండి

- స్పందనలో ఫిర్యాదు చేసిన కోనకొండ్ల రాజేష్

అనంతపురం రూరల్, అర్టోబర్ 10 ప్రభాతవార్త:

అక్రమాలకు,అవినీతికి పాల్పడుతూ తప్పుడు సర్వేలు చేస్తు భూ తగాదాలకు కారకు డైవుతున్న కూడేరు మండల సర్వేయర్ బాషాపై చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించి స్పందన కార్యక్రమంలో జెసి కేతన్ గార్గ్‌కు బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోనకొండ్ల రాజేష్ ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా కోనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ మండల సర్వేయర్ ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి తన కుటుంబ సభ్యుల పేరు మీద ఎకరాలకు ఎకరాలు ప్రభుత్వ భూములను చేయించుకోవడం జరగడంతో పాటు మండలానికి కేటాయించిన సర్వే యంత్రాని తన కుమారుడికి ఇచ్చి ప్రైవేట్‌గా సర్వేలు చేస్తూ వేల రూపాయలు సంపదించడం జరుగుతుందని బాషా అక్రమాలకు సంబందించిన ఆధార లను జెసికి కేతన్ గార్గ్‌కు అందజేశామని వాటీ ఆయన పరిశీలించి విచారణ చేసి సర్వేయర్ పై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

స్పందనలో ఫిర్యాదు చేస్తున్న కోనకొండ్ల రాజేష్

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

- జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తంరెడ్డి

శింగనమల, అక్టోబర్ 10 ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ నిరంతరం పోరాటం చేస్తున్నారని, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మంత్రి రోజా మాట్లాడే విధంగా దయ్యాలు వేదాలు వల్లించే విధంగా ఉందని, పవన్ కళ్యాణ్ ఏ రోజు వచ్చినా ప్రజా సమస్యలపై మాట్లాడుతారని, మంత్రిగా ఉండి పర్యటక రంగానికి ఆమె ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. అలాగే మంత్రి రాంబాబు అధికారంలో ఉన్న ప్రజలకు చేసింది శూన్యమని ఆయన విమర్శించారు. వైకాపా తెలుగు దేశం పార్టీ 60:40 బంధం కాదా అని మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాబు అవినీతి మీద పుస్తకాలు వేయించి నేటికీ వాటిమీద చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్‌ను విమర్శించడం మాని పోలవరం ప్రాజెక్టుపై శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలని సూచించారు.



బొమ్మన పురుషోత్తం రెడ్డి

పప్పు శనగ విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్

- ప్రతి రైతు ఇకెవైసి చేయించుకోవాలి : ఏఓ చిన్నమ్మ

వరిపాలాలను పరిశీలిస్తున్న ఏఓ చిన్నమ్మ

ఇకెవైసి చేస్తున్న వ్యవసాయ సిబ్బంది

శింగనమల, అక్టోబర్ 10 ప్రభాతవార్త

పప్పు శనగ విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్లు ఏఓ చిన్నమ్మ పేర్కొన్నారు. సోమ వారం మండల పరిధిలోని ఆకు లేడు, సర్సాపురం రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి రైతు ఈకెవైసి చేయించుకోవాలని, పంట నమోదుకు సంబంధించి తప్పనిసరిగా వేలి ముద్రలు వేయాలన్నారు. అనంతరం వరి పంటను పరిశీలించి ఆకు ముడత, పచ్చ పురుగు నివారణకు క్వినాలాపస్ 2ఎంఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ప్రతి రోజు లోకల్ మార్కెట్‌ప్రైజ్ అప్‌డేట్ చేయాలని ఆమె వ్యవసాయ సిబ్బందికి తెలిపారు. పంట నమోదు ఖరీఫ్-2022కి ఇకెవైసి వేలి ముద్రలు సమీప రైతు భరోసా కేంద్రంలో, ఇనెల 12వ తేది లోపల నమోదు చేయించుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వం అందించే పథకాలను అనర్హులు అవుతారు కావున ఈ అవకాశాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది అఖిల, అనుష, రైతులు పాల్గొన్నారు.

శ్రీసాయిబాబా నేషనల్ హైస్కూల్‌లో పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం శ్రీ సాయిబాబా నేషనల్ హై స్కూల్‌లో 2001-2002 వరకు విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థుల సమ్మేళన-గురుపూజోత్సవం ఆదివారం రాయల్ ఫంక్షన్ హాల్ రామ్‌నగర్

పూర్వపు విద్యార్థులు

గ్రామాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారు

- నీచ రాజకీయాలకు పాల్పడుతున్న పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు

- అనంతపురం రూరల్ జడ్పిటిసి సభ్యుడు జూటూరు చంద్రకుమార్

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

.పరిటాల కుటుంబం పెత్తందారి తనాన్ని జీర్ణించుకోలేని రాప్తాడు నియోజకవర్గ ప్రజలు 2019 ఎన్నికల్లో ఓటుతో తరిమికొట్టారని, వారికి ఉనికి ప్రశ్నార్థక మవుతున్న తరుణంలో గ్రామాల్లో చిచ్చు పెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని అనంతపురం రూరల్ మండల జడ్పిటిసి సభ్యుడు జూటూరు చంద్రకుమార్ మండి పడ్డారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామంలో దళితుల పట్టాలను తొలగించారంటూ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై నింధారోపణలు చేయిస్తూ దుష్ప్రచారం చేస్తున్న విషయమై ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. 2014లో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సహకారంతోపాటు గ్రామంలోని ఎస్సీలు చందాలు వేసుకుని భూమిని కొనుగోలు చేశారన్నారు. దీనిపై కన్నేసిన అప్పటి మంత్రి పరిటాల సునీత్ 2019 ఎన్నికల కోడ్ సమయంలో ఇదే భూమిలో కొందరు దళితులకు పట్టాలిప్పించారు. పదేళ్లు ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న పట్టించుకోని సునితమ్మ 2019లో తీరా ఎన్నికల ముందు అది కూడా కోడ్ అమలులో ఉన్న సమయంలో పట్టాలిప్పించారంటే దీని వెనుక రాజకీయమేమిటో అర్థం చేసుకోవాలని ప్రజలను కోరారు. వారిలోనూ అనర్హులే ఎక్కువగా ఉన్నారు. పేదల నేది కాకుండా టీడీపీ కార్యకర్త ప్రా మాణికంగా పట్టాలిప్పించరన్నారు. ఇది కోర్టులో ఉందని ఈ క్రమంలో కొందరు భూమిలోకి వెళ్తున్నారు. కోర్టు తీర్పు రాక ముందే ఎలా పిజిషన్‌లోకి వెళ తారని ప్రశ్నించారు. గ్రామస్తులందరికీ ఉపయో గ పడే జగనన్న కాలనీనే ఇక్కడ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

జూటరు చంద్రకుమార్

చౌళూరు రామకృష్ణరెడ్డి హత్య అప్రజాస్వామికం

- నివాళులు అర్పించిన యువజన విద్యార్థి విభాగం నేతలు

అనంతపురం సిటీ, అక్టోబర్ 10 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గ మాజీ సమన్వయకర్త, సీనియర్ నేత చౌళూరు రామకృష్ణరెడ్డి హత్య అప్రజాస్వామికమని వైఎస్ఆర్ సిపి యువజన విద్యార్థి విభాగం నేతలు ఖండించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం వైఎస్ఆర్‌సిపి యువజన విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చౌళూరు రామకృష్ణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతినాయుడు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఆధ్వర్యంలో దివంగత నాయకుడు రామకృష్ణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ పటిష్టతకు కృషి చేయడంతోపాటు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నిక కావాలంటూ నిరంతరం పనిచేసిన చౌళూరు రామకృష్ణరెడ్డి కొందరు కుట్రపన్ని అప్రజా స్వామికంగా హత్య చేయడం దారుణమన్నారు. ప్రతి వైసిపి కార్యకర్త జీర్ణించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చౌళూరు రామకృష్ణరెడ్డి హత్యలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ కఠినంగా శిక్షించాలని, ఇందులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ గుర్తించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వారి కుటుంబానికి యువజన విద్యార్థి విభాగం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల నేతలు గువ్వల రాజేష్‌రెడ్డి, భాను ప్రకాష్‌రెడ్డి, జీలాన్ బాషా, సురేష్ కుమార్‌రెడ్డి, శ్రీనివాస దత్తరాయల్, ఆవుల రాఘవేంద్రరెడ్డి, సుధీర్‌కుమార్‌రెడ్డి, నవీన్‌కుమార్, రాజురాయల్, శ్రీధర్‌రెడ్డి, సాయికిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణరెడ్డికి నివాళులు అర్పిస్తున్న యువజన విద్యార్థి విభాగం నేతలు

మానసిక వ్యాధి గ్రస్తులపై వివక్ష వద్దు - సీనియర్ సివిల్ జడ్జి ధీనబాబు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

ప్రపంచ మానసిక ఆరోగ్య దినంను పురస్కరించుకుని ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ అనంతపురం శాఖ, మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ ఫైనాన్స్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్ మెడికల్ అసోషియేషన్ హాలులో అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి ధీనబాబు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ మైరెడ్డి నీరజ హాజరయ్యారు. జిల్లాలో ఉన్న మెడికల్ కళాశాల, ఆయుర్వేద, హోమియోపతి, నేచురోపతి, ఫిజియోథెరఫీ, ఫార్మసీ, నర్సింగ్, ల్యాబ్ టెక్నా లజీ, ఆర్ట్స్ కళాశాల, ఎస్కేయూ నుంచి వచ్చిన విద్యార్థులకు మానసిక ఆరోగ్యముపై వివిధ రకాల పోటీలు నిర్వహించి సుమారు 80 మందికి జిల్లా జడ్జి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, సైకియాట్రి డాక్టర్ల సమక్షంలో ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. ది నేషనల్ ట్రస్టు యాక్ట్ 1999 ప్రకారం బుద్ధి మాంధ్యం, ఇతర మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని ఏ రకంగా అయినా ఎవరైనా ఇబ్బంది పెట్టినా, హాని కలిగించినా, అవమానానికి గురిచేసినా, లైంగిక, శారీరక దాడులకు పాల్పడినా, మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడినా నా యశాఖ పరంగా కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మైరెడ్డి నీరజ, డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైకియాట్రిస్టులు డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ శ్రీకాంత్‌గుప్తా, సైకాలజిస్ట్ విజయ్‌పద్మ, మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ ఐఎంఎ హాల్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి కోర్టు రోడ్డు మీదుగా తిరిగి మెడికల్ కళాశాలకు చేరింది.

సిపిఐ జాతీయ మహా సభలను విజయవంతం చేద్దాం

- సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ డి.చెన్నప్ప యాదవ్

శింగనమల, అక్టోబర్ 10 ప్రభాతవార్త

భారత కమ్యునిస్టు పార్టీ 24వ జాతీయ మహా సభలను విజయవంతం చేద్దామని సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ డి.చెన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని సలకం చెరువు గ్రామంలో సిపిఐ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిపిఐ జాతీయ మహా సభలు గత 48 సంవత్సరాల క్రితం జరిగాయని, ఆ తర్వాత ఈ నెల 14వ తేది నంఉచి 18వ తేది వరకు విజయవాడ నగరంలో 24వ మహా సభలు జరగనున్నాయి. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న సిపిఐ కుటుంబ సభ్యులు పార్టీ సానుభూతి పరులు అందరూ పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజినేయులు, సహాయ కార్యదర్శి ఓబులపతి, భయన్న, కోనప్ప, నాగరాజు, నాగమ్మ, లక్ష్మమ్మ, రామాంజి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

అరుణ తార సదాశివన్

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

కమ్యునిస్టు ఉద్యమ నేత, శ్రామిక వర్గం కోసం తుది శ్వాస వరకు శ్రమించిన కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ వర్ధంతి 12న ఘనంగా నిర్వహించేందుకు సిపిఐ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. సదాశివన్ స్వాతంత్ర్య ఉద్యమం చేస్తూ కమ్యునిస్టు పార్టీకి ఆకర్షితుడై స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యునిస్టు ప్రముఖుల్లో సదాశివన్ ఒకరు. ప్రజా ఉద్యమాలు నడిపించిన మహోన్నత వ్యక్తిగా ప్రతిపక్షాలతో సైతం జేజేలు కొట్టించుకున్న అరుణతార సదాశివన్ వర్ధంతిని విజయవంతం చేయాలని వారు కోరారు.

అరుణ తార సదాశివన్

ఇంటర్ విద్యార్థిని మృతికి కారణమైన యువకున్ని కఠినంగా శిక్షించాలంటూ విద్యార్థుల ర్యాలీ

కదిరి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

నల్లచెరువు మండలానికి చెందిన ఇంటర్ విద్యార్థిని సంధ్యారాణి మృతికి కారణమైన నల్ల చెరువు యువత ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి ఇంతియాజ్‌ను కఠినంగా శిక్షించాలంటూ సోమవారం కదిరి పట్టణంలో విద్యార్థినిలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో మావ హారంగా ఏర్పపి ఇంతియాజ్‌ను కఠినంగా శిక్షించాలంటూ నింధితుడికి వ్యతిరేకంగా నినా దాలు చేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ.. అభం శుభం ఎరుగని విద్యార్థి సంధ్యా రాణిని తీవ్ర వేదింపులకు గురి చేసి ఆమెను మానసికంగా శోభకు గురిచేసిన నింధితునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో విద్యార్థి నీల పట్ల వేదిం

04ATP10.qxd:04ATP10.qxd 11/10/22 10:53 PM Page 1

ఆసియా ఖండంలోనే గొప్ప అకాడమి నాసిన్

- రాష్ట్రానికి కేంద్రం..కేంద్రానికి రాష్ట్రం అండదండలు ఎన్నటికీ ఉంటాయి - 500 ఎకరాల్లో నిర్మిస్తున్న నాసిన్ పనులకు మౌళిక సదుపాయాలు కల్పిస్తాం - పాలసముద్రం వద్ద నూతన కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు కాబోతోంది - నాసిన్ పరిశ్రమలో అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి - పాల్గొన్న ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, కలెక్టర్, ఎస్‌పి

నాసిన్ పరిశ్రమ మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి బుగ్గన

రౌండ్‌టేబుల్ సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న మంత్రి

మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎంపి మాధవ్

గోరంట్ల, అక్టోబర్ 10 ప్రభాతవార్త

ఆసియా ఖండంలోనే గొప్ప అగ్రగామిగా నాసిన్ పరిశ్రమ నిలుస్తోందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ పరిశ్రమ నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజే ంద్ర నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న నాసిన్ పరిశ్రమ నిర్మాణం పనులకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంలో భాగంగా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించడానికి విచ్చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖామంత్రితో పాటు స్థానిక ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ, కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్‌దేవ్, జాయింట్ కలెక్టర్ చైతన్య, డిఎస్‌పి రమ్య, ఆర్డీఒ భాగ్యరేఖ, డిపిఆర్‌ఒ వేలా యిదమ్, నాసిన్ పరిశ్రమ ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, డైరెక్టర్ నారాయ ణస్వామి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాజేంద్ర నాథ్‌రెడ్డి అక్కడికి చేరుకోగానే ఎంపి, ఎమ్మెల్యేలతో పాటు జిల్లా స్థాయి అధికారులు పుష్పగుచ్చాలతో ఆయనకు స్వాగతంపలికారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ చొరవతో నాసిన్ పరిశ్రమ పనులు వేగవంతంగా జరుగున్నాయని ఈ పరిశ్రమలో పనిచేసే ఉద్యోగుల పిల్లల సౌకర్యార్థం నూతనంగా కేంద్రీయ విశ్వ విద్యాలయం మంజూరు కావడం వాటికి స్థలాన్ని కేటాయించడం వంటి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. నిర్మాణం పనులకు కావాల్సిన నీరు, ఇతర ముఖ్యమైన మౌళిక సదుపాయాలకు ఎలా ంటి కొరత లేకుండా చూస్తామన్నారు. ముఖ్యంగా ఐఎఎస్‌ల కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మసూరిలో ఒక పరిశ్రమ, ఐపిఎస్‌ల కోసం హైద రాబాద్‌లో సర్దార్‌వల్లభాయ్ అకాడమి ఏర్పాటు చేశా రని వాటికి ధీటుగా ఏపి లో సైతం మరో అకాడమిని దాదాపు 500 ఎకరాల్లో నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్య క్ర మంలో స్థానిక సర్పంచు గంగప్ప, కురబ సత్యనారాయణ, జిల్లా కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, నాగేనాయక్, పాటూరి శంకర్‌రెడ్డి, లక్ష్మినరసప్ప, గోవిందురెడ్డి, ఇదయతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత జగన్‌దే

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

మహిళకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి.

వ్యాధిగ్రస్థుడి బార్యకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెం కట్రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని గుప్తా కాలనీలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి అధికారులు, వైసీపీ శ్రేణులతో కలిసి ప్రతి ఇంటికి ప్రభుత్వం అదిస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచర్లను అందజేశారు. జాతి పిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని స్థాపించి స్వర్గీయ వైఎస్ ఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల ధరికి చేర్చాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సచవాలయ వ్యవస్థను రూపొందించి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చా రన్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అన్నివర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధి సాదించేందుకు చేయూతను అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి మరో 30 ఏళ్ళు ముఖ్యమంత్రిగా కొనసాగించాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆకాక్షించారు.

వ్యాధిగ్రస్థుడికి రూ.20 వేల ఆర్థిక సహాయం : పామిడి గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొండిపురంలో దేవాలయంలో పూజలు చేపట్టిన గుంతకల్లు ఎమ్మెలే వై.వెంకట్రామిరెడ్డి అదేగ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధిగ్రస్థుడు వన్నూరప్ప కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నాభర్త కిడ్నీ వ్యాధితో సతమతం అవుతున్నాడని అందువల్ల ఆదుకోవాలని వన్నూరప్ప బార్య లింగమ్మ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికి విన్నవించుకోగా స్పందించిన ఆయన ఆమెకు రూ.20 వేలను అందజేస్తూ ఆందోళన చెందవద్దని మేమంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

వెలవెలబోయిన ప్రభుత్వ కార్యాలయాలు : పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు లేకపోవటంతో వెలవెలబోయాయి. వివిధ శాఖల అధికారులంతా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పాల్గొన్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజవ్వటం ద్వార కార్యాలయాలన్నీ బోసిపోగా సమస్యలతో కార్యాలయాలకు చేరుకున్న ప్రజలు అవస్థలు పడ్డారు. ప్రభుత్వం ప్రతి ఇంటికి అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచర్లను సచివాలయ ఉద్యోగులు పంపిణీ చేయగా ఇంటింటి వద్ద ఉన్నటువంటి వారిని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికి వైసీపీ వార్డు ఇన్‌చార్జ్ పార్వతీశ్వర్‌రెడ్డి పరిచయం చేస్తుండటం ఆయన నమష్కరిస్తూ ముందుకు సాగటం వివిధ శాఖల అధికారులంతా వెంట నడవటం గమనార్హం.

వాల్మీకుల కళ్యాణమండపం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించండి : పట్టణంలో వాల్మీకుల కళ్యాణమండపం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించి నిధులను విడుదల చేయాలని వైసీపీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి అనుంపల్లి సూరి ఆద్వర్యంలో వాల్మీకి సంఘం అద్యక్షులు ఈశ్వరయ్య గోపాల్ రామాంజనేయులు, సోమశేఖర్, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైరె ర్మన్ మీసాల రామచంద్ర ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికి విన్నవించారు. త్వరలోనే వాల్మీకులతో సమావేశమై వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వై.వెంక ట్రామిరెడ్డి వాల్మీకులకు హామి ఇచ్చారు. ఈకార్య క్రమంలో గుత్తి మార్కె ట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ మురళీ మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్య రాలు లావ నూరు శోభామధు సూద న్‌రెడ్డి, వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, లావనూరు మధుసూదన్‌రెడ్డి, చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి, ఆసిఫ్, అణిమిరెడ్డి, జోజోడే కుమార్, పి.కొండిపురం సునీల్‌రెడ్డి, మునగల రంగనాయకులు, రమణారెడ్డి, మూలి నాగేశ్వర్‌రెడ్డి, తవిశెల కృష్ణారెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, ఈశ్వ ర్‌రెడ్డి, ఐడియా మధుసూదన్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, రామాం జనేయులు, వెంకటేష్ నాయక్, వీరాంజనేయులు, ఓబుళేసు, చంద్రశేకర్‌రెడ్డి, రామగిరి రామాంజ నేయులు, సుధాకర్, నారాయణస్వామి, గోవిందనాయక్, తిక్క స్వామి, జయరామిరెడ్డి, మల్లికార్జున, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బది తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదవాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పం - నగర మేయర్ మహ్మద్ వసీం

కార్యక్రమంలో మాట్లాడుతున్న మేయర్ వసీం

జాతీయ ప్రధానమంత్రి అప్రెంటిస్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త

.పేద విద్యార్థులు కూడా ఉన్నతచదువులు చదవాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. స్థానిక బాలుర ఐటిఐలో సోమవారం నిర్వహించిన జాతీయ ప్రధాన మంత్రి అప్రెంటీష్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ మహ్మద్ వసీం హాజరయ్యారు. బాలుర ఐటిఐ ప్రిన్సిపాల్ మెహబూబీ అధ్యక్షతన వహించిన కార్యక్రమంలో మేయర్ మహ్మద్ వసీం మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా మీరు చదవండి మిమ్మల్ని చదివించి మీకు ఉపాధి కల్పించే బాధ్యత మాది అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా నింపుతున్నారు.

ప్రతియేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ, మరోవైపు ప్రైవేట్ రంగం లో ఉపాధి కల్పనకు అవసరమైన స్కిల్ డెవలప్‌మెంట్ పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. పరిశ్రమలలో ఉద్యోగాల కల్పనకై 75 శాతం స్థానికులకే ఉద్యోగాలలు ఇచ్చేలా చట్టాన్ని తీసుకువస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతోందన్నారు. విద్యార్థులకు తోడుగా నివలుస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య కోసం ప్రవేశ పెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకుని మీరంతా సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరా లని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ శ్రీనివాసులు, బాలికల ఐటిఐ ప్రిన్సిపాల్ నందకుమార్, ఉరవకొండ ఐటిఐ ప్రిన్సిపాల్ నాగరాజు, జిల్లాలోని పలు పరిశ్రమల హెచ్‌ఆర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

నూతన రైతుభరోసా కేంద్రం వద్ద ఎమ్మెల్యే, వ్యవసాయ శాఖ జెడి తదితరులు

పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

బుక్కపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో రైతు భరోసా కేంద్రంను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తకోట, యర్లం పల్లి, బిట్రెకుంటపల్లి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులకు అవసరమైన అన్ని రకాల వస్తువులను రైతుభరోసా కేంద్రం ద్వారా అందించాలని ఆర్‌బికె సిబ్బందికి తెలియ జేశారు. అలాగే పంట నమోదు చేసిన రైతుల యొక్క పంట ధృవీకరణ పత్రంను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. పంటలు సాగు చేసిన రైతులతో ఈ-కెవైసి ప్రక్రియను జిల్లా వ్యవసాయాధికారి పరిశీలించారు. అలాగే ఆయా గ్రామాలలోని గడపగడ పకు వెళ్ళి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు ఎవరైనా అర్హులై ఉండి పథకాలు అందని వారి వివరాలను సేకరించి వారికి వెంటనే న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారనంటూ ఓ రైతు ఎమ్మెల్యే వద్ద ఆవేదన వ్యక్తం చేయ డంతో వెంటనే విద్యుత్ అధికారులను చరవాణి ద్వారా సంప్రదించిన ఎమ్మెల్యే వారిపై ఆగ్రహం వ్యక్తం చేసి రెండు రోజులలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయాధికారి వై.వి.సుబ్బారావు, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ వెంకటచౌదరి, గ్రామ అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ పి.కేశప్ప, మండల వ్యవసా యాధికారి సతీష్ బాబు, ఎస్ఐ నరసింహులు, సింగిల్ విండో ప్రసిండెంట్లు, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ పి.నాగమణి కేశవ, ఎంపిపి శ్రీధర్‌రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఆదినారాయణ, ఎంపిటిసిలు హర్షవర్ధన్‌రెడ్డి, డీలర్ రఘు, బిట్రకుంటపల్లి కిష్టయ్య, అగ్రహారం సర్పంచ్ నాగేంద్రమ్మ, నర సింహులు, అగ్రహారం ఎంపి టిసి కిష్టప్ప, యాదాలంకపల్లి సర్పంచ్ సత్య వతి, ఆర్.బి.కె. సిబ్బంది, బి.సూర్యనారాయణ, జడ్‌బిఎన్‌ఎఫ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కొత్తకోట గ్రామ రైతులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అర్హులైన అందరికి వర్తిస్తాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమ వారం యాడికి మండలం రాయలచెరువు గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కుటుంబంలో అర్హులైన వారికి వివిధ పథకం ద్వారా అందిన మొత్తాన్ని వివరించారు. చందన గేటు సమీపంలో ప్రారం భ మైన కార్యక్రమంలో ప్రజల నుండి మంచి స్పందన లభించింది. తిరిగి ము ఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని మహిళలను అభ్య ర్థిం చారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాల రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, రాయల చెరువు సర్పంచు తలారి అరుణ, తలారి నాగేష్, సర్పంచులు సంజీవులు, రుక్మనంద రెడ్డి, పద్మ నాభరెడ్డి, కార్యకర్త లు రషీ ద్, శివప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్థిక మంత్రి బుగ్గనను కలిసిన ప్రభుత్వ విప్ కాపు

మంత్రిని కలిసిన ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం, అక్టోబర్ 10 (ప్రభాతవార్త)

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్ అనంతపురం జిల్లాకు సోమవారం విచ్చేసారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమె ల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మంత్రి బుగ్గన్నరాజేంద్రనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చాలు అందజేసి స్వాతాభినందనలు తెలిపి రాయదుర్గం అభివృద్ధిపై చర్చించారు.

సైకిల్ జాతాతో ఆర్టీసీ ఉద్యోగుల ప్రతిఘటన

జిల్లాధికారి కార్యాలయంలో ప్రతిఘటన జరుపుతున్న ఆర్టీసీ సిబ్బంది

బళ్లారి, అక్టోబర్10, ప్రభాతవార్త ; తమను ప్రభుత్వ ఉద్యోగులుగా పరగణించాలని పోరాటం జరిపి, సమ్మెలో పాల్గొని సస్పెన్షన్‌కు గురైన రాష్ట్ర ఆర్టీ సీ సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర ఉద్యోగులు తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సైకిల్‌జాతా ద్వారా ప్రతిఘటన జరిపారు. సస్పెన్షన్‌కు గురైన తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఇతర ఉద్యోగులపై ఉన్నతా ధికారుల వేధింపులు నియంత్రించాలని, ప్రభుత్వ ఉద్యో గులతో పాటు సమానంగా వేతనాలు చెల్లించాలని, సమ్మె సమయంలో తమపై వేసిన కేసుల్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు జిల్లా బళ్లారి నుంచే సైకిల్ జాతా ద్వారా పోరాటం చేపట్టేందుకు నేటి నుంచి శ్రీకారం చుట్టినట్లు ప్రదర్శనకారులు తెలిపారు. తమ సైకిల్ జాతా ద్వారా రాష్ట్రం లోని అన్ని జిల్లాలకు వెళ్లి ప్రతిఘటన జరుపుతామని పేర్కొన్నారు. గత నాలుగు నెలలక్రితం నిరవధిక సమ్మె చేపట్టినప్పుడు మీ సమస్యలు 15 రోజుల్లోగా తీర్చుతామని చెప్పిన మంత్రి శ్రీరాములు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని, ఆయన ధోరణికి నిరసనగా తాము ఈ సైకిల్‌జాతా ఆందోళన చేపట్టినట్లు వారు వివరించారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం, అక్టోబర్ 10 ప్రభాతవార్త

.గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కారం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంక టరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల పరిధి లోని తనకంట వారి పల్లి బుడ్డారెడ్డిపల్లి గ్రామాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమక్షంలో కొన్నింటిని పరిష్కరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను తెలియజేయడానికి తమ ఇంటి వద్దకే వాలెంటీర్లు వస్తున్నారని, మీ సమస్యలు ఏవైనా ఉన్న యెడల వాలెంటీర్ల ద్వారా సచివాలయంలో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా..? అన్న విషయంపై నేరుగా ప్రజల వద్ద అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలన్ని కూడా నెరవేర్చడం జరుగు తోందన్నారు. గ్రామ ప్రజలు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. త్వరలో జరగనున్న భూ పంపిణీ కార్యక్రమంలో అర్హత ఉండి సాగులో ఉన్న వారికి పట్టాలను పంపిణీ చేస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇంటి పట్టాలు తదితర ఫిర్యాదులను స్వీకరించి, వెంటనే సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని అప్పటికప్పుడే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎఫ్ఏసి తహశీల్దారు యోగేశ్వరిదేవి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ మమతాదేవి, జడ్పి వైస్ చైర్మన్ కామిడిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి చెన్నవీరస్వామి, ఏపిఓ అనిల్‌కుమార్‌రెడ్డి, ఆ యా గ్రామాల వైఎస్ ఆర్‌సిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాలికె అనుమతి లేకుండా టవర్ క్లాక్ నిర్మాణంపై సభ్యుల ఆరోపణ

- అభివృద్ధికి సహకరించరా అంటున్న ప్రతిపక్ష బీజేపీ సభ్యులు.... మహానగరపాలికె సభలో వాగ్వాదం

సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న మేయర్ ఎం.రాజేశ్వరి

బళ్లారి, అక్టోబర్10, ప్రభాతవార్త ; బళ్లారి మహానగరపాలికె సర్వసభ్య సమావేశం జెడ్పీ నజీర్ సభాభవనంలో సోమ వారం నాడు జరిగింది. సభకు మేయర్ ఎం.రాజే శ్వరి అధ్యక్షత వహించారు. సభ ప్రారంభం కాగానే నగరం లోని రాయల సర్కిల్‌లో టవర్ క్లాక్ (గడియార గోపురం) నిర్మాణంపై పాలకపక్షమైన కాంగ్రెస్, ప్రతిపక్షం బీజేపీ సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. తొలుత కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గాదెప్ప, వివేక్ తదితరులు మాట్లాడుతూ నగరంలో నిర్మిస్తున్న టవర్ క్లాక్ నిర్మాణానికి మహానగరపాలికె అనుమతి తీసుకోలేదని, పాత టవర్ క్లాక్ కూల్చేందుకు కూడా పాలికె అనుమతి తీసుకోలేదని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సర్వాధికారి ధోరణితో వ్యవహరిస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రి కలిసి జిల్లా యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి నూతన టవర్ క్లాక్ నిర్మాణం చేపట్టి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించగా, ప్రతిపక్ష సభ్యులైన శ్రీనివాసమోత్కర్, హనుమంతు గుడికంటి తదితరులు అభివృద్ధి పనులు చేపడుతుండడం మీ కాంగ్రెస్ వారికి ఇష్టం లేదా అని ప్రశ్నించారు. అందుకు తమ అభ్యంతరంలేదని, అయితే మహానగరపాలికె అనుమతి పొందాల్సిన అవసరం ఉంది కదా అని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎం.ప్రభంజన్‌కుమార్, వివేక్ తదితరులు ఘాటుగా సమాధానమిచ్చారు.

దీంతో కొంతసేపు పాలక, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు జరిగాయి. కమిషనర్ రుద్రేష్ జోక్యం చేసుకుని ప్రస్తుతం నిర్మిస్తున్న టవర్ క్లాక్ నిర్మాణానికి సంబంధించి జిల్లా ధికారి కార్యాలయం నుంచి తగినంత సమాచారం సేకరించినట్లు, మహానగరపాలికె ఇందుకు సంబంధించి అనుమతి జారీ చేసిందని సభకు తెలిపారు. సభకు ఆలస్యంగా వచ్చిన రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర కూడా టవర్ క్లాక్ నిర్మాణంలో మహానగరపాలికెలో కాంగ్రెస్ పాలనలో ఉన్నదని నిర్లక్ష్యం చేస్తూ ఆ పనులకు అనుమతి తీసుకోకుండా సొంత నిర్ణయంతో నిర్మాణ కార్యాన్ని చేపట్టారని, అయితే మహానగరపాలికె ఆ పనులను నిలిపివేయవచ్చునని, అయితే నగరం అభివృద్ధి, సౌందరీకీకరణకు తాము వ్యతిరేకులంకాదని పాలకపక్షం సభ్యుల పరంగా సభకు తెలిపారు. ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డి, బీజేపీ సభ్యులు ఎన్‌వోసీ జారీ చేసినట్లు సభకు తెలిపారు. నగరంలో ఇతర అభివృద్ధి పనులు చేపట్టకపోవడం పట్ల పలువురు సభ్యులు సభలో ఆరోపణ చేయగా, బీజేపీ సభ్యుడు హనుమంత తమ ప్రభుత్వం నుంచి వివిధ రోడ్ల పనులు నగరంలో జరుగుతున్నాయని తెలపగా, కాంగ్రెస్ కార్పొరేటర్ జానకి ముందు తమ వార్డులో శౌచాలయాల సమస్య పరిష్క రించాలని, బీజేపీ వారి అభివృద్ధి ఇదేనా అని ఆమె వారిని ప్రశ్నించారు. సుధీర్ఘంగా జరిగిన సభలో ఇతర అభివృద్ధి అంశాలపై చర్చలు జరిగాయి.

నేడు బళ్లారికి మాజీ సీఎం సిద్ధరామయ్య రాక

మాజీ సీఎం సిద్ధరామయ్య

బళ్లారి, అక్టోబర్10, ప్రభాతవార్త ; ఏఐసీసీ నాయ కుడు రాహుల్ గాంధీ 'భారత్ జోడో పాదయాత్ర' బహిరంగ సభ ఈనెల 15వ తేదీన బళ్లారిలో జరగనున్నది. ఈ నేపథ్యంలో బహిరంగసభ ఏర్పాట్లను పరిశీలించేందుకు మంగళవారంనాడు ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బళ్లారికి రానున్నారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో బెంగళూరు నుంచి సిద్ధరా మయ్య బళ్లారికి చేరుకుంటారు. అనంతరం రాహుల్ బహిరంగ సభ జరిగే నగరంలోని మున్సిపల్ హైస్కూల్ మైదానంలో వేదిక ఏర్పాట్ల పరిశీలన చేస్తారు. అనంతరం హోస్పేట రోడ్డులోని గురు ఫంక్షన్‌హాలులో పార్టీ నాయ కుల, కార్యకర్తల సభలో పాల్గొని ప్రసంగిస్తారని డీసీసీ అధ్యక్షుడు జి.ఎస్. మహ్మద్‌రఫిక్ ఒక ప్రకటనలో తెలిపారు.

జగనన్న సంక్షేమ పాలనకు